www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

విశ్వవిద్యాలయ స్థాయి తొలి తెలుగు వార పత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్


సంపుటి : 2 | సంచిక : 13 | 03-01-2022 | పుటలు : 4


## నూతన విద్యా విధానం అమలులో ఏపి నెంబర్ వన్




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

**29.12.21 (మీడియాసెల్)** దేశ వ్యాప్తంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తామని చెప్పిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ నాయకత్వంలో విద్యా వ్యవస్థలో మార్పులు వస్తున్నాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో "జాతీయ విద్యా విధానం - అమలు, ప్రధానోపాధ్యాయుల పాత్ర" అనే అంశంపై చర్చా వేదికను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖామంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, ఎమ్మెల్సీలు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం అమలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందంజలో ఉందని అన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధికి సిఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ వహించారని చెప్పారు. టీచర్స్ నైపుణ్యాలను పెంపొందించేందుకు దేశంలో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక చట్టం చేసి, ఆంధ్రకేసరి యూనివర్సిటీని తీసుకువచ్చిందని తెలిపారు. ఉపాధ్యాయ కోర్సులు, శాశ్వత శిక్షణ కార్యక్రమాలు వర్సిటీ నిర్వహిస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన "నాడు - నేడు" కార్యక్రమానికి ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం మరువలేనిదని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆశయ సాధనకు అనుగుణంగా కోవిడ్ నేపథ్యంలో కూడా ప్రధానోపాధ్యాయులు కష్టపడి నాడు-నేడు కార్యక్రమాన్ని విజయవంతం చేసారని కోనియాడారు. రాష్ట్ర విద్యా వ్యవస్థను పటిష్టపరచే విధంగా డి.ఈ.ఓ, ఎం.ఈ.ఓ పోస్టులను భర్తి చేస్తామని, విద్యారంగంలో ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రణాళికనలు రూపొందిస్తున్నామని తెలిపారు. విద్యావ్యవస్థపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని సమస్యలన్ని త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. నాణ్యమైన విద్యా విధానం కొరకు అందరి సూచనలు, సలహాలను స్వీకరిస్తామని తెలియజేసారు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడంలో గురువుల పాత్ర కీలకమని, జాతీయ విద్యా విధానం అమలుకు గురువులంతా కృషి చేయాలని అన్నారు. భారతదేశానికి చెందిన మేధావుల మేధస్సును దేశం కొరకు ఉపయోగించాలని కోరారు. నాణ్యమైన విద్యతోనే దేశ భవిష్యత్ సాధ్యమవుతుందని పెర్కొన్నారు. నూతన విద్యా విధానంలో అనేక అవకాశాలు, ప్రయోజనాలు ఉన్నాయని వాటిని అందరికీ అందించాల్సిన బాధ్యత గురువులపై ఉందని అన్నారు. ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సమాజంలో గురువులకు ఎంతో గౌరవం ఉందని, గురు స్థానాన్ని కాపాడుకుంటూ, గురువులకు ఉన్న గౌరవాన్ని మరింత పెంచే విధంగా పని చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని దానికి తగినట్టుగా గురువులు సహకరిస్తున్నారని తెలిపారు. తరువాత రాష్ట్ర హెచ్.ఎమ్స్ సంఘ డైరీ, క్యాలెండర్ లను ఆవిష్కరించారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కత్తి నరసింహారెడ్డి, పాకలపాటి రఘువర్మ, ఇళ్ళ వెంకటేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రధానోపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యాక్షులు జి.వి.నారాయణరెడ్డి, జిల్లా అధ్యాక్షుడు చేవూరి రవి, రాష్ట్ర సహా కార్యదర్శి కోళా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కూర్మారావు, కోశాధికారి పి.వి.వి.సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు కె.వి.రమణరావు తదితరులు పాల్గొన్నారు.




హెచ్.ఎమ్స్ సంఘ డైరిని ఆవిష్కరిస్తున్న అతిథులు

## నూతన ఆలోచనలతో వర్సిటీని అభివృద్ధిచేద్దాం




నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన వీసీ.

**01.01.21 (మీడియాసెల్)** నూతన సంవత్సరం 2022లో నూతన ఆలోచనలతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేద్దామని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. నూతన సంవత్సరం 2022 సందర్భంగా విశ్వవిద్యాలయ సిబ్బందికి ప్రత్యేక అల్పాహారాన్ని ఏర్పాటు చేసారు. విశ్వవిద్యాలయ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విభాగాల వారిగా కేంద్ర పరిపాలన భవనంలోని కార్యాలయాల్లో వీసీ, రిజిస్ట్రార్ లను కలిసి శుభాకాంక్షలను తెలియ జేసారు. యూనివర్సిటీ ఈసి హాల్ లో వీసీ జగన్నాథరావు నూతన సంవత్సర క్యాలెండర్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ కుటుంబ సభ్యులకు నూతన సంవత్స రంలో మేలు జరగాలని, నూతన విద్యా విధానాలతో అభివృద్ధి సాధించాలని శుభాకాంక్షలు తెలియజేసారు. 2021వ సంవత్సరం అనేక సమస్యలను ఎదుర్కొన్నామని అయినప్పటికి విద్యాపరమైన అంశాలలో రాజీపడలేదని ఆన్ లైన్ విజ్ఞానాన్ని అందించామని చెప్పారు. ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించామని చెప్పారు. 2022వ సంవత్సరంలో నూతన ఆలోచనలతో విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పరచేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని అన్నారు. ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్ కళాశాలలకు చెందిన అధ్యాపకులను విద్యాపరమైన పరిశోధనపరమైన అంశాలలో ముందుండాలని సూచించారు. నూతన విద్యావిధానాలతో ఈ సంవత్సరం ముందుకు సాగాలని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారి విజ్ఞానాన్ని అన్ లైన్ ద్వారా అందించి విజ్ఞానాన్ని వికసింపచేయాలని తెలిపారు. యూనివర్సిటీకి ఐ.ఎస్.ఓ.గుర్తింపు, ఏ.ఐ.సి.టి.ఇ. గుర్తింపులను సాధించామని 2022లో నాక్ గుర్తింపును సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ మరియు అనుబంధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది వీసీ,రిజిస్ట్రార్ లకు శుభాకాంక్షలు తెలియజేసారు.



# సంపాదకీయం



## ప్రకృతి ఒడి - బడి

*చిత్రం వటతరోర్మూలే*
*వృద్ధా: శిష్యా: గురుర్యువా!*
*గురోస్తు మౌనం వ్యాఖ్యానం*
*శిష్యాస్తు ఛిన్న సంశయా:!!*

అదొక మర్రిచెట్టు.దాని క్రింద గురువుగారు, శిష్యులు. చిత్రమేమిటంటే గురువుగారు యువకుడు, శిష్యులంతా తలపండిన (జ్ఞాన)వృద్ధులు. గురువు గారిది మౌనబోధ. శిష్యుల సంశయాలు తొలగిపోతుంటాయి. నిత్య విద్యార్థిగా ఉండే గురువు తన శిష్యులందర్నీ మహాజ్ఞానులుగా మారుస్తాడు.

విజ్ఞానార్జనకు,విద్యా బోధనకు బాధ్యతాయుత ఆలోచనా విధానాన్నివ్వటానికి ఉన్న వ్యవస్థలే విశ్వవిద్యాలయాలు.

విశ్వవిద్యాలయాలు ఉన్నత భావాలను విరజిమ్మే సంస్థలు. అద్భుతమైన ప్రేరణనిచ్చే అగ్ని పర్వతాలు. బుద్ధిని,శారీరక, మానసిక శక్తినీ ఆహ్వానించే విద్య, స్వచ్ఛతను చేకూర్చి,విశాల మానసిక శక్తుల్ని, నిర్మాణాత్మక, సృజనాత్మక ప్రయోజనాల కోసం మలిచే విద్యను ఇవాళ విద్యార్థులకు అందించాల్సిన అవసరం, ప్రాచీన భారతీయ విద్యా విధానంలో కొన్ని విశేషాలను విద్యార్థుల్లో ప్రవేశపెట్టాల్సిన అవసరం ఇవాళ ఎంతో ఉంది.

విజ్ఞానాన్వేషణ కోసం విశ్వవిద్యాలయాలలో ప్రవేశించిన యువత సర్వోత్తమ విషయాలను అన్వేషించినప్పుడే, అటువంటి విజ్ఞానాన్ని అనుభవించి ఆనందించగలిగినప్పుడే తమ మేధాశక్తితో వృద్ధి చేసుకున్నప్పుడే, తమ విజ్ఞానాన్ని ఇతరులతో పంచుకున్నప్పుడే,ప్రేరణనిచ్చే సహకరించే అధ్యాపకులు ఉన్నప్పుడే విశ్వవిద్యాలయమైనా, కళాశాలైనా, పాఠశాలైనా తన లక్ష్యాలను చేరుకున్నట్లు.

ప్రాచీన భారతీయ గురుకులాల్లో ఇప్పుడున్న ఏ ఆధునిక సౌకర్యాలు అప్పుడు లేవు. కట్టెలు కొట్టటం, వంటచేయటం వంటి దైనందిన కార్యక్రమాలు కూడా విద్యా శిక్షణలో భాగమే. మృతసంజీవనీ విద్య కోసం వెళ్లిన కాచునకు శుక్రాచార్యుడు ఇచ్చిన మొదటి యూనిట్ సిలబస్ ఆవులను అరణ్యాలలోకి తోలుకొనివెళ్లి మేపుకొని రావటం,గడ్డివేయటం, పాలు తీయటం.కచుడు చాలా వినయంగా,మౌనంగా ఆ పనిలోనే నిమగ్నమైన ఘట్టాన్ని మనం గమనిస్తాం. ఏచెట్టు ఆకు, బెరడు, వేళ్ళు,తీగలలో ఉన్న ఔషధం ఏ వ్యాధికి నివారణమో కూడా నాటి సాధారణ విద్యలో భాగమే.

మన భారతీయ విద్యా విధానంలో గురుకులాల్లో గురుశిష్యుల మధ్య పరస్పర విశ్వాసం, గౌరవం, ప్రేమ తిరిగి నెలకొల్పడానికి టాగోర్ శాంతినికేతన్ ఓపెన్ స్కూల్ విధానం ఎలా ఉందో అటువంటి వాటిని నన్నయ విశ్వవిద్యాలయంలో ఓపెన్ ఎయిర్ క్లాస్ రూమ్స్ ప్రారంభించటం ఎంతో విశేషమైన విషయం. ప్రకృతి ఒడిలో అరిస్టాటిల్ గ్రీక్ డెల్ఫీ 'బహిర బోధనల్లా', భారతీయ గురుకుల 'మతిప్రసార విధానం' (మైండ్ ట్రాన్స్ఫరెన్స్ )ప్రకృతిలో తరగతి వాతావరణాన్ని, సెమినార్ వేదికల్ని ఏర్పాటు చేస్తున్న విశ్వవిద్యాలయ ఉపకులపతి గారి మహత్తర యజ్ఞంలో భాగస్వామ్యం కావటమే మన ముందున్న లక్ష్యం. ఈ అభివృద్ధి యజ్ఞంలో భాగస్వామ్యం కాబోయే శ్రేయోభిలాషులైన దాతలకు స్వాగతం!

– నన్నయవాణి

# వినూత్న 'ఓపెన్ ఎయిర్ డిస్కోర్స్' ప్రారంభం

ఆదికవి నన్నయ ప్రాగణంలోని "వినూత్న" ఓపెన్ ఎయిర్ డిస్కోర్స్ ను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గురువారం ప్రారంభించారు. స్పృహ సైకాలజీ అలుమ్ని అసోసియేషన్(పూర్వ విద్యార్థులు) సహకారంతో కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీలోని డాక్టర్ వినయ్ సుంకర హెల్త్ సెంటర్ పక్కన కదంబ వృక్షాల నీడలో 'వినూత్న' పేరుతో ఓపెన్ ఎయిర్ డిస్కోర్స్ ను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు డాక్టర్ వినయ్ సుంకర విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, "వినూత్న" ఓపెన్ ఎయిర్ డిస్కోర్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విశ్వజనీనమైన ఆలోచనలతో వినూత్న విధానాలతో విజ్ఞానాన్ని వికసింపచేయడానికి "వినూత్న" ఓపెన్ ఎయిర్ డిస్కోర్స్ చక్కని వేదిక అని అన్నారు. ప్రకృతి ఒడిలో విద్యాబోధన అనేది ప్రాచీన భారతీయ సంస్కృతిలో భాగమని చెప్పారు. గురు ముఖమైన శాంతినికేతన్ విద్యా విధానం ప్రాచీన భారతదేశంలో ఉండేదని తెలిపారు. కోవిడ్ కాలంలో దేశ విదేశాలలో భౌతిక దూరాలను పాటిస్తూ ఓపెన్ ఎయిర్ విద్యా విధానాన్ని ఎక్కువ అవలంబిస్తున్నారని చెప్పారు. ఓపెన్ ఎయిర్ తరగతులు, విద్య విజ్ఞాన చర్చలు, విద్యార్థుల కార్యక్రమాలు, శిక్షణ తరగతులు వంటి వాటికి వినూత్న ఓపెన్ ఎయిర్ డిస్కోర్స్ వేదిక కావాలని చెప్పారు. పాఠ్య పుస్తకాల్లోని విద్యాబోధనలే కాకుండా సమాజానికి ప్రయోజనకరమైన, అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను చర్చించాలని తెలిపారు. విశ్వవిద్యాలయానికి విద్యార్థులే ప్రధానమని వారి ఉన్నతికి పాటుపడతానని,ఓపెన్ ఎయిర్ తరగతులు,ఓపెన్ ఎయిర్ సదస్సు వేదికలు ఏర్పాటు చేస్తామని తెలియజేసారు.




"వినూత్న" ఓపెన్ ఎయిర్ డిస్కోర్స్ లో మాట్లాడుతున్న వీసీ

స్పృహ సైకాలజీ అలుమ్ని అసోసియేషన్ ప్రెసిడెంట్ సుంకర నాగేంద్రకిషోర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధిలో అలుమ్నిని భాగస్వామ్యం చేస్తూ చక్కని అవకాశం కల్పిస్తున్న వీసీకి కృతజ్ఞతలు తెలిపారు. ఓపెన్ ఎయిర్ డిస్కోర్స్ కు సంబంధించిన సిమెంట్ బల్లలను అలుమ్ని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసామని దీనిని మరింత అభివృద్ధి చేసి వీసీ ఆశయాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతామని పెర్కొన్నారు. కొవిడ్ సంక్షోభాన్ని జయిస్తూ తక్కువ కాలంలో వందకు పైగా వెబినార్లు నిర్వహించి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తున్న వీసీ జగన్నాథరావుకు స్పృహ సైకాలజీ అలుమ్ని అసోసియేషన్ నాయకులు సన్మానించి జ్ఞాపికను అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డా.వి.పెర్సిస్, డా.కె.రమణేశ్వరి, ఆచార్య ఎస్.టేకి, ఈసీ మెంబర్ డా.బి.జగన్మోహనరెడ్డి, స్పృహ సైకాలజీ అలుమ్ని అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.నాగేంద్రకిషోర్, సెక్రటరీ ఎస్.రాజేష్ ఖన్నా, ప్రోజెక్ట్ చైర్మన్ గాదె కిషోర్, చండీప్రియ, గూడూరి రాధిక, భారతరత్నమ్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ సర్వీసెస్‌లో కళాశాలల పాత్ర కీలకం

**30.01.21** (మీడియాసెల్)

విద్యావంతులంతా సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని కమ్యూనిటీ సర్వీసెస్ లో కళాశాలల పాత్ర ఎంతో కీలకమైనదని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటి గురువారం బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రూ ఎడ్యుకేషన్ (BCDE) ఆన్లైన్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల అధికారులు, యూనివర్సిటీ అధికారులు ఆన్లైన్ సదస్సుకు హాజరైయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ జగన్నాథరావు మాట్లాడుతూ మెరుగైన సమాజ నిర్మాణానికి విద్యావంతులను భాగస్వామ్యం చేయాలని గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ఆలోచనలను సాకారం చేస్తూ కమ్యూనిటీ సర్వీసెస్ ను క్షేత్ర స్థాయిలో తీసుకువెళ్ళి మంచి ఫలితాలను అందించడంలో కళాశాలల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రూ ఎడ్యుకేషన్ లో భాగంగా యూనివర్సిటీ పరిధిలోని ప్రతీ మండలానికి వందమంది విద్యార్థులు క్షేత్ర స్థాయిలో కమ్యూనిటీ సేవలు అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలన్నారు. కమ్యూనిటీ సేవలలో ఉన్న విద్యార్థుల సేవలకు తగినట్టు వారికి ప్రతిఫలం ఉంటుందన్నారు. ఆయా మండలాలలోని విద్యార్థుల ద్వారా కమ్యూనిటీ సేవలను కళాశాలలు నిర్వహిస్తాయని, కళాశాలలకు అవసరమైన మార్గదర్శకాలు యూనివర్సిటీ ద్వారా అందిస్తామని చెప్పారు. కమ్యూనిటీ సర్వీసెస్ కు సంబంధించి ప్రత్యేక టీమ్ ను యూనివర్సిటీ స్థాయిలోను, కళాశాలల స్థాయిలోను ఏర్పాటు చేస్తామన్నారు. BCDE, సూక్ష్మ ప్రణాళిక మరియు నియంత్రణ కోసం గ్రామ స్థాయి సర్వే నిర్వహించడం ద్వారా అన్ని స్థానిక వనరులను మ్యాప్ చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, స్థానిక వనరులను సద్వినియోగం చేసుకొనే విధంగా పాటుపడాలన్నారు. గృహ ఆదాయ స్థాయి మెరుగుపరచడం, మెరుగైన జీవన నాణ్యత, సాంకేతిక అభివృద్ధి వంటి విషయాలతో కమ్యూనిటీ సంక్షేమాన్ని సూక్ష్మ స్థాయిలో పెంచాలన్నారు. ఆరోగ్యం, విద్య, ఆర్థిక, నీరు, క్లీన్ & గ్రీన్ ఎన్విరాన్మెంట్ వంటి కమ్యూనిటీ సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మెరుగైన సమాజ నిర్మాణానికి యూనివర్సిటీ, కళాశాలలు, విద్యావేత్తలు, విద్యార్థులు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ సదస్సును యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు, అనుబంధ కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

# ఉపకులపతి ఉవాచ

## కాలం - కర్తవ్యం



అందరికీ 2022 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు.

చీకటిని తిడుతూ కూర్చునేకంటే చిన్న దీపాన్ని వెలిగించమని ఒక మాట ఉంది.అది అందరికీ తెలుసు. సూర్యుడు, భూమి తమ కర్తవ్యాన్ని తాము నిరంతరాయంగా నిర్వహిస్తున్నాయి. అంతెందుకు విశ్వంలో ప్రతీది అంతే. ప్రకృతి కూడా అంతే. సృష్టిలో కంటికి కనిపించని కాలం నిశ్శబ్దంగా సాగిపోతూ తన పని తాను చేసుకు పోతుంది.సూర్యాస్తమయాలు ఒక్కటే కంటికి కనిపించేవి.

'గుప్పిటలో ఇసుక లాగా జారిపోవు కాలం' అన్నారో కవి. కనిపించని కాలాన్ని సాపేక్ష సిద్ధాంతం ద్వారా శాస్త్రబద్ధం చేశారు ఐన్స్టయిన్. సెకన్లనీ, నిమిషాలని ఆదాచేస్తే కొన్ని గంటలు మన అధీనంలో ఉంటాయి. అప్పుడు సమయం సద్వినియోగం అవుతుంది. సమయాన్ని విద్యగా, శ్రమగా, ధనంగా, కర్తవ్యంగా (డ్యూటీ) తర్జుమా చేసుకోవడం ఒక్కటే మన చేతుల్లో ఉంది. కాలాన్ని వెనక్కి తీసుకుని రావడం, సృష్టించి ఇవ్వటం ఎవరి చేతుల్లోనూ లేదు. వెళ్లిపోయిన క్షణం తిరిగిరాదని అందరికీ తెలుసు.

విలువైన కాలాన్ని మనకు నిర్ణయింపబడిన పనిని మనం చిత్తశుద్ధితో చేయటానికి,మన కర్తవ్యాన్ని మనం నిర్వర్తించడానికి సద్వినియోగం చేసుకుంటే జీవితాన్ని సఫలం చేసుకున్నట్లే!

- మొక్కా జగన్నాథరావు

# నన్నయ ఫిల్మ్‌ఫన్‌కు స్పందన



విశ్వవిద్యాలయంలో "ఫిల్మ్ ఫన్" కార్యక్రమానికి విద్యార్థుల నుండి మంచి స్పందన వచ్చిందని సామాజిక అంశాలను ప్రతిబింబిస్తు చక్కని లఘు చిత్రాలను రూపొందించారని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. జాతీయ లఘుచిత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం వెక్టార్ క్లబ్ ఆధ్వర్యంలో "ఫిల్మ్ ఫన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంజనీరింగ్ కళాశాలలోని అన్ని విభాగాల నుండి ఎనిమిది లఘుచిత్రాలు విద్యార్థులు రూపొందించారు. యూని వర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో వీటిని ప్రదర్శించి ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు పాల్గొని ఉపన్యసించారు. వీసీ మాట్లాడుతూ విద్యార్థుల్లోని విజ్ఞానాన్ని, సృజనాత్మకతను, ప్రతిభను వెలికితీయాలనే ఆలోచనతో ఫిల్మ్ ఫన్ కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వాటిని ప్రోత్సహించడంలో అధ్యాపకులు ముందుండాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వివిధ సామాజిక సమస్యలను చిత్రీకరించారని తెలిపారు. సమాజంలోని పరిస్థితులపై దృష్టి సారించడానికి విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు చక్కని అవకాశాలన్నారు. విద్యార్థులంతా సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత పెంచుకొని ఉన్నత శిఖారాలకు చేరుకోవాలన్నారు. సామాజిక అంశాలను ప్రతిబింబించే విధంగా రూపొందిన డార్క్ మాస్క్ మరియు మిస్సింగ్ అనే రెండింటిని ఉత్తమ చిత్రాలుగా ఎంపిక చేసి నగదు బహుమతిని అందించి విద్యార్థులను వీసీ అభినందించారు. ప్రోగ్రామ్ కన్వీనర్ గా ఈసీఈ కోర్సు కోఆర్డినేటర్ అలికాని విజయదుర్గ, కోకన్వీనర్ గా యానికెజియా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డా.వి.పెర్సిస్, ఆచార్య ఎస్.టేకి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్‌తో ఉత్తమ పరిశోధనలు




సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

**28.01.21 (మీడియాసెల్)** ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మిషన్ లెర్నింగ్ పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని విద్యార్థులను పరిశోధనల వైపు నడిపించాలని, ఉత్తమ పరిశోధనలు చేయాడానికి అధ్యాపకులు మార్గనిర్దేశం చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీలో మంగళవారం రిసెంట్ అడ్వాన్సిస్ ఇన్ రీసెర్చ్ ఇన్ ఏరియాస్ ఆఫ్ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ విత్ రిఫరెన్స్ టు అప్లికేషన్స్ ఇన్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లోని ఈ.ఐ.ఈ. విభాగం మరియు యూనివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్క్ షాప్ కు కన్వీనర్ గా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కోఆర్డినేటర్ డా.బి.జగన్మోహనరెడ్డి వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మిషన్ లెర్నింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ఉత్తమ పరిశోధనలు చేయాలని అన్నారు. నేటి ఆధునిక కాలంలో అన్ని రంగాల్లోని ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మిషన్ లెర్నింగ్ పాత్ర ఎంతో పెరిగిందని తెలిపారు. భవిష్యత్ లో మరింత సాంకేతిక అభివృద్ధి దిశగా సమాజం పయనిస్తుందన్నారు. కోవిడ్ సమయంలో ఇటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వైద్య సేవలు అందించిన విషయాలను ప్రస్తావించారు. డేటా ఎనలైజింగ్ కు మిషన్ లెర్నింగ్ ఎలా ఉపయోగపడుతుందో వివరించారు .సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన అవగాహన ఒప్పందాలు, ప్రోజెక్టులు, పరిశోధనలు ఎక్కువగా జరగాలన్నారు. ప్రగతి ఇంజనీరింగ్ కాలేజ్ కెమిస్ట్రీ ఆచార్యులు డా.పి.వి.ఎస్.మాచిరాజు మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇటీవల కాలంలో ఎంతో అభివృద్ధిని సాధించిందన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేసిన వీసీ మొక్కా జగన్నాథరావు పేరులో కెమిస్ట్రీ పదజాలానికి సంబంధించిన వివిధ రసాయన మూలకాలు ఉన్నాయని విశ్లేషించారు. (Mo)k(k)a J(ag)a(n)(na)d(h)a (ra)(o) M (మాల్బిడెనం), K(పోటాషియం), Ag(సిల్వర్), N(నైట్రోజన్), Na (సోడియం), H(హైడ్రోజన్), Ra (రేడియం), O(ఆక్సిజన్) తో పోల్చారు. ఇలాంటి అత్యద్భుతమైన మూలక సమ్మేళనం వీసీ పేరులో ఉండడం ద్వారా వాటి చర్య శీలతతో అన్ని సామర్థ్యాలను ఉపయోగించి ఈ యూనివర్సిటీని అభివృద్ధికి కృషి చేస్తున్నారని మాచిరాజు పేర్కొన్నారు. ఎన్.ఐ.టి. వరంగల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పెరుగు శ్యామ్ మాట్లాడుతూ మానవ మేధస్సుకు, విజ్ఞానానికి ప్రతిరూపంగా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఉందన్నారు. నేటి ఆధునిక కాలంలో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ను అన్ని రంగాల్లో ఉపయోగిస్తున్నారని చెప్పారు. వైద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మిషన్ లెర్నింగ్ పరిజ్ఞానాన్ని ఏ విధంగా ఉపయోగిస్తున్నారో వివరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కోఆర్డినేటర్ డా.బి.జగన్మోహనరెడ్డి, ప్రిన్సిపాల్స్ డా.వి.పెర్సిస్, డా.కె.రమణేశ్వరి, జె.హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## మంచి మాట

*వాదన తాత్కాలికమైన విజయాన్ని ఇవ్వవచ్చునేమో కానీ అవతలివారు నీకు శాశ్వతంగా దూరమవుతారు. ఓర్పు తాత్కాలికమైన ఓటమిని ఇవ్వవచ్చేమో కానీ శాశ్వతమైన బంధాలను ఏర్పరచగలదు.*



# ఇప్పటికిప్పుడు

మెతుకులు మెతుకులుగా విసిరేయబడ్డ
ఆకలి రాగాల జీవితాన్ని
మట్టిలో నుంచే జాగ్రత్త చేసుకుంటున్న ధైన్యం
ఆటలుగా ఆపిలుగా
ఆనందాలుగా అల్లరులుగా కాలాన్ని ఖాళీ చేస్తున్న
గొప్పింటి గారాల పసితనపు వైనం

శోకాల కావ్యాలను దాటుకుంటూ
కన్నీటి ఇతిహాసాలను జతచేసుకుంటూ
బాధల్లోంచే భవిష్యత్తును రాబట్టుకునే ప్రయత్న సాక్ష్యం
సంతోషాల వారసత్వంలోంచి
సంబరాల సాన్నిహిత్యంలోంచి
కాలక్షేపాల ఖరీదైన జీవిత గమనమే లక్ష్యం

యీ బాల్యమే తార్కాణం
ఇరు పట్టాల ప్రసంగాల లోంచి
వసంతాలను కలగనడం
యీ చిత్రమే సజీవ దర్పణం
భిన్న పార్శ్వాల దారుల్లోంచి
అభివృద్ధి అందలాలను ఆశించడం

గ్రహాల లోతుల్ని శోధించే భారతమా
నిజాల ఎత్తుల్నీ బరువుల్నీ విస్మరించకు
అంతరిక్షాలను అధిరోహించే ముందు
యీ వింత రోగాలకు అవసరం
కాసింత మానవతా విచక్షణ.



– వేనంక చక్రవర్తి.
మంచిర్యాల

# ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం.ఎస్.ఎన్.క్యాంపస్



కాకినాడ అచ్చంపేట జంక్షన్ లో గల ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎమ్. ఎస్. ఎన్. క్యాంపస్ నందుద ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 134వ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని క్యాంపస్ లోని గణిత శాస్త్ర విభాగం నిర్వహించింది. క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. కమల కుమారి మాట్లాడుతూ గణిత శాస్త్రం ప్రతి ఒ విద్యార్థికి నిత్యజీవితంలో ఏదో విధంగా సహాయపడుతూనే ఉంతుందని, మనం ఏ విభాగానికి చెందిన వారమైనప్పటికీ గణిత శాస్త్రం నేర్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని, అలాగే రామానుజన్ గణిత శాస్త్రంలో అనేక పరిశోధనల ద్వారా భావితరాలకు వివిధ సిద్ధాంతాలను అందించారని,వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి సమాజానికి మంచి చేయాల్సిందిగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా క్యాంపస్ లో మ్యాథమెటిక్స్ హబ్ ని ఏర్పాటు చేశారు దీనిలో స్వాతంత్రానికి పూర్వం గల నాణాలు ,పలు దేశాల కరెన్సీ నోట్లు, స్టాంపులు కాంపిటీటివ్ పరీక్షలకు సంబంధించిన నోటిఫికేషన్ వివరాలు మెటీరియల్స్ వివిధ శాస్త్రాలకి గణిత శాస్త్రానికి గల సంబంధాల వివరాలు ఉంచారు. విద్యార్థులకు వివిధ గణిత శాస్త్రమునకు సంబంధించిన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లో ప్రొఫెసర్ ప్రశాంతిశ్రీ ,గణిత శాస్త్ర అధ్యాపకులు పుట్టపు శ్రీనివాస రావు, సిహెచ్ స్రవంతి జి.దుర్గా భవాని వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 2022

**JANUARY**

| Su | Mo | Tu | We | Th | Fr | Sa |
|---|---|---|---|---|---|---|
| | | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |
| 30 | 31 | | | | | |

**FEBRUARY**

| Su | Mo | Tu | We | Th | Fr | Sa |
|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | | | | | |

**MARCH**

| Su | Mo | Tu | We | Th | Fr | Sa |
|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 29 | 30 | 31 | | |

**APRIL**

| Su | Mo | Tu | We | Th | Fr | Sa |
|---|---|---|---|---|---|---|
| | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |

**MAY**

| Su | Mo | Tu | We | Th | Fr | Sa |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 |
| 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |
| 29 | 30 | 31 | | | | |

**JUNE**

| Su | Mo | Tu | We | Th | Fr | Sa |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | 29 | 30 | | |

**JULY**

| Su | Mo | Tu | We | Th | Fr | Sa |
|---|---|---|---|---|---|---|
| | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |
| 31 | | | | | | |

**AUGUST**

| Su | Mo | Tu | We | Th | Fr | Sa |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |
| 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 |
| 28 | 29 | 30 | 31 | | | |

**SEPTEMBER**

| Su | Mo | Tu | We | Th | Fr | Sa |
|---|---|---|---|---|---|---|
| | | | | 1 | 2 | 3 |
| 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 | |

**OCTOBER**

| Su | Mo | Tu | We | Th | Fr | Sa |
|---|---|---|---|---|---|---|
| | | | | | | 1 |
| 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
| 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 |
| 30 | 31 | | | | | |

**NOVEMBER**

| Su | Mo | Tu | We | Th | Fr | Sa |
|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 |
| 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 29 | 30 | | | |

**DECEMBER**

| Su | Mo | Tu | We | Th | Fr | Sa |
|---|---|---|---|---|---|---|
| | | | | 1 | 2 | 3 |
| 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 | 31 |

# క్యాలెండర్ కథ

ల క్రీ. పూ. 45 లో ఈజిప్ట్ వాళ్లు కాలెండర్ ను కనుగొన్నారు.నాగరికత ప్రారంభమైన రోజుల్లో సూర్యోదయం, సూర్యాస్తమయాల ఆధారంగా మనుషులు పగలు, రాత్రిని గుర్తించేవాళ్లు.

క్రీ. పూ 2000 లో బాబిలోయన్లు 3 వ నెలలో కొత్త సంవత్సరం వేడుకలను జరిపేవారు. క్రీ. శ. 5 వ శతాబ్దంలో వరహమిహురుడు చైత్రమాసాన్ని సంవత్సరాదిని లెక్కించాడు. క్రీ.శ. 57 వ సంవత్సరంలో విక్రమ నామశకం ఆరంభమైనట్లు భారత క్యాలెండర్ చెప్పింది. ఇస్లాం మతస్థులు మొహరంతో నూతన సంవత్సరం ఆరంభమవుతుందని చెప్పారు. బౌద్ధులు ఏప్రిల్ మాసం మొదటి పున్నమి రోజు నూతన సంవత్సరం జరుపుకుంటారు. క్యాలెండర్ కు రూపమిచ్చిన వ్యక్తిగా రోమన్ పాలకుడైన జూలియస్ సీజర్ జ్యోతిష శాస్త్రవేత్త సొసీజన్ సహాయంతో ఒక క్యాలెండర్ ను రూపొందించాడు. ఏడాదికి 365 రోజులు లెక్కగట్టి ఈ క్యాలెండర్ ను రూపొందించాడు. దీనినే సౌరమాన క్యాలెండర్ అని అంటారు.

ముస్లింలతో పాటు కొంతమంది చంద్రుడి గమనం ఆధారంగా క్యాలెండర్ ను అనుసరిస్తారు. క్రీ.శ 1582లో గ్రెగోరియన్ సౌరమానం ఆధారంగా రూపొందించిన క్యాలెండర్ ని నేడు అన్ని దేశాలు అనుసరిస్తున్నాయి. తొలుత ఈ క్యాలెండర్ 10 నెలలు 300 రోజులు మాత్రమే ఉండేవి. అయితే ఫ్యామ్పినియస్ రాజు జనవరి,ఫిబ్రవరి నెలలును జతచేసి సంవత్సరానికి 365 రోజులు ఉండేటట్లు రూపొందించాడు.

మార్కెట్ ఎకానమీ రాజ్యమేలుతున్న నేటి కాలంలో కొత్త కొత్త క్యాలెండర్లు, గ్రీటింగులు ,డైరీలు ఇతర బహుమతుల వ్యాపారం కోట్లలో ఉంటుంది. జేసీ హక్స్ లీ అనే అమెరికన్ మొదటిసారిగా గ్రీటింగ్ కార్డులు తయారుచేశాడు. లండన్ మ్యూజియంలో ఈ తొలి గ్రీటింగ్ కార్డ్ నేటికీ ఉంది. ఈ గ్రీటింగ్ కార్డ్ పై "ఏ హ్యాపీ మీ న్యూ ఇయర్ టు యు"అని రాసి ఉంటుంది.

మన తెలుగు రాష్ట్రాల్లో ఉగాదిని,సిక్కులు డిసెంబర్లో, జైనులు నవంబర్లో కొత్త సంవత్సరం వేడుకలను జరుపుకుంటారు. ఆర్మీనియా లో జూలై 9, నేపాల్ లో ఏప్రిల్ 14, రొమాన్స్ మార్చి 1న, చైనాలో ఫిబ్రవరి 4న, క్యూబాలో జనవరి 25 న, మొరాకో అక్టోబర్ 3న, రష్యన్లు సెప్టెంబర్ 1న,ఈజిప్షియన్లు జనవరి 7న కొత్త సంవత్సరం వేడుకలను జరుపుకుంటారు.

ఈ విధంగా ప్రపంచ దేశాలు ఏ విధంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న ఆ దేశాల ప్రజలు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

**బి.సుశాంత్ కుమార్ ,బీఈడీ, ఆదికవి నన్నయ యూనివర్సిటీ**

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in